APTEL /26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....

**OLDAGE HOME**

▸▸ విజయవాడ పెనమలూరులో వృద్ధులకు అన్ని సౌకర్యాలతో మదర్స్ లవ్ వెల్ఫేర్ ట్రస్ట్ కలదు. వృద్ధాప్య పెన్షన్ ఉన్నవాళ్లు కూడా అర్హులు. ✆ 96522 19416

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 196 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 ఆదివారం 6 సెప్టెంబర్ 2026 వెల : 05/-

## నా గురువు చేతిలో నేనూ
# దెబ్బలు తిన్నాను

విజయవాడ, సెప్టెంబర్ 5 : తాను చదువుకునే రోజుల్లో భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడి చేతిలో దెబ్బలు తిన్నానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు ఉపాధ్యాయులుగా ఉన్న వారు కూడా దెబ్బలు తిన్నవాళ్లేనని పేర్కొన్నారు. నేడు విద్యార్థులు మరింత సుకుమారంగా మారిపోయారని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఈరోజు (శనివారం) విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

ఆ ప్రిన్సిపాల్‌ను దారుణంగా చంపేశారు..

మొన్న రంపచోడవరంలో ఓ అమ్మాయి బాగా మాట్లాడిందని.. ఆ తర్వాత చూస్తే ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అంటే విద్యార్థుల్లో క్లాస్ రూమ్‌తో పాటు, బయట జరిగే పరిస్థితులు ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. మొన్న పదోతరగతి చదివే పిల్లలు ప్రిన్సిపాల్‌ను దారుణంగా చంపేశారని చెప్పారు. విజయనగరంలో ఫోన్ చూడవద్దంటే.. తల్లిని కూడా చంపేశారని ప్రస్తావించారు. విశాఖపట్నంలో టీచర్ హోంవర్క్ చేయలేదని కొడితే.. పిల్లాడు చనిపోయాడని అన్నారు. కొంతమంది పిల్లలు పరీక్షలు పాస్ కాలేమనే భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం మారిన పరిస్థితులకు అనుగుణంగా సున్నితంగా ఉపాధ్యాయులు ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇక్కడ 175 మంది బెస్ట్ గురువులు ఉన్నారని ప్రస్తావించారు. ఏఐలో కూడా చాలా మార్పులు వస్తున్నాయని.. వాటిని కూడా గమనించాలని అన్నారు. టెక్నాలజీని అవైడ్ చేయలేరని... ఎవరైనా స్వీకరించాలి.. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



టీచింగ్ ప్రొఫెషన్ ఇప్పుడు బాగా మారిపోయింది..

టెక్నాలజీతో కొత్త సవాళ్లు, కొత్త అవకాశాలు వస్తున్నాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల గురువు, విద్యార్థికి ఒకే సమాచారం వస్తోందని పేర్కొన్నారు. కానీ టీచర్‌కు ప్రత్యామ్నాయం మళ్లీ మరొక టీచరే మాత్రమేనని తెలిపారు. టెక్నాలజీతో అనేక కొత్త సవాళ్లు వచ్చాయని చెప్పుకొచ్చారు. 'టీచింగ్ ప్రొఫెషన్ ఇప్పుడు బాగా

2 లో

## రాజకీయాల నుంచి శాశ్వతంగా
# తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన

- వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి
- ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న



విజయవాడ, సెప్టెంబర్ 5 : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మరోవైపు, రేపు (సెప్టెంబరు 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## టాటా ప్రాజెక్టుతో బ్లూ కాలర్
# ఉద్యోగాలు పెరుగుతాయి



హైదరాబాద్, సెప్టెంబర్ 5 : టాటా ప్రాజెక్టుతో బ్లూ కాలర్ ఉద్యోగాలు పెరుగుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సచివాలయంలో TCS–హైపర్వాల్ట్ ప్రతినిధుల బృందం తో సీఎం ఈరోజు (శనివారం) సమా వేశం అయ్యారు. దేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదనపై సీఎం చర్చించారు. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ సామర్థ్యంతో టీసీఎస్, హైపర్‌వాల్ట్, భాగస్వామ్య సంస్థలు కలిపి ఈ ప్రాజెక్టులో రూ.70 వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నాయి. దీంతో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. టీసీఎస్ ప్రతినిధులతో సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

టాటా ప్రాజెక్టుతో నా కల నిజమైంది..

టాటా ప్రాజెక్టుతో తన కల నిజమైందని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇంత పెద్ద ఇన్వెస్ట్‌మెంట్ తెలంగాణకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణకు ఇది మంచి గుడ్ న్యూస్ అని చెప్పారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను దావోస్‌లో కలిసి పెట్టుబడులు పెట్టాలని తాము కోరామని ప్రస్తావించారు. టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ చేపట్టిన వన్ గిగావాట్ డేటా సెంటర్ రాష్ట్రంలో రూ.70 వేల కోట్ల భారీ పెట్టుబడి పెడుతోందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో 7 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. త్వరలోనే కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్డు వేస్తామని అన్నారు. ఆ రేడియల్ రోడ్డును భారతరత్న రతన్ టాటాకు అంకితం చేస్తామని తెలిపారు.

2037 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం..

గ్లోబల్ సమ్మిట్‌లో చెప్పినట్లుగానే తాము పనిచేస్తున్నామని

2 లో

# 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు
## మంత్రి నారా లోకేశ్ ప్రకటన




- విజయవాడలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం
- హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని వెల్లడి
- వచ్చే ఏడాది ఏప్రిల్ లోపు వర్సిటీల్లో ఫ్యాకల్టీ నియామకాలు పూర్తి
- వివాదాస్పద జీవో 117 రద్దు, పారదర్శక బదిలీలతో ఉపాధ్యాయులకు న్యాయం

## ఢిల్లీని ముంచెత్తిన
# భారీ వర్షం..
## రెడ్ అలర్ట్ జారీ!




## గోదావరి కాలుష్యానికి కారణమైన ఏపీ పేపర్ మిల్‌పై
# ఉద్యమిస్తాం



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 5 : ఏపీ పేపర్ మిల్ యాజామాన్యం వైఖరిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి కందుల దుర్గేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గతంలో రాజమండ్రి వచ్చినప్పుడు ఈ పేపర్ మిల్ నుంచి వచ్చే కాలుష్యంపై

మిగతా 2లో...

## మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి
# చంద్రబాబులా పారిపోం



అమరావతి, సెప్టెంబర్ 5 : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికలు నిర్వహించినప్పుడు చంద్రబాబు భయపడి పారిపోయారని ఎద్దేవా చేసిన ఆయన, ప్రజాస్వామ్యంలో గెలుపోటములను ప్రజల తీర్పు ద్వారానే తేల్చుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక పోరును ఎదుర్కొనేందుకు తమ పార్టీ అన్ని విధాలా సమరసన్నాహాలతో సిద్ధంగా ఉందని

▸▸ మిగతా 2వ పేజీలో..

# 2029 నాటికి మరో మూడు డీఎస్సీలు

సెప్టెంబర్ 5 : ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని, అందుకోసంతమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2029లోగా మరో మూడు మెగా డీఎస్సీలు నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో శనివారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారని, ఇచ్చిన మాటకు కట్టుబడి 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని తెలిపారు. "సీబీఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సీబీఎన్" అని అభివర్ణించిన లోకేశ్, చంద్రబాబు నాయకత్వంలో గతంలో 14 డీఎస్సీల ద్వారా సుమారు రెండు లక్షల మంది ఉపాధ్యా యులను నియమించిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. పని చేసేవాళ్లకే రాళ్ల దెబ్బలు తగులుతాయని, ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు తనపై విమర్శలు చేస్తున్నా పట్టించుకోనని అన్నారు. "ఓటమిని అంగీకరించడం అనేది నాడిక్షనరీలో లేదు. చిన్న చిన్న స్పీడ్ బ్రేకర్లు వస్తుంటాయి. కానీ నా లక్ష్యం ఒక్కటే.. అంగన్‌వాడీ నుంచి పీజీ వరకు 'ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడం" అని లోకేశ్ ధీమావ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఖాళీగాఉన్న యూనివర్సిటీ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీపైనా మంత్రి కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల కు కొత్త జవసత్వాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

**గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి తేడా ఇదే..**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జీవో 117 కారణంగా సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడి ప్రైవేటుకు వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ జీవోను రద్దు చేసిందని, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి 'మోడల్ ప్రైమరీ స్కూల్' వ్యవస్థను తీసుకొచ్చామని వివరించారు. దీని ఫలితంగా ఈ ఏడాది ఏకంగా 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని, ఈ ఘనత పూర్తిగా ఉపాధ్యాయులదేనని ప్రశంసించారు. ఉపాధ్యాయుల సర్వీస్ విషయాల్లో పారదర్శకత కోసం 'లీప్ యాప్'ను తీసుకొచ్చామని, బదిలీల ప్రక్రియను కూడా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు.

ప్రతి విద్యార్థి ప్రాణం విలువైందే..

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఓ విషాదకర ఘటనను ప్రస్తావిస్తూ లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి పక్కన కూర్చుని మాట్లాడిన ఓ విద్యార్థిని రెండు రోజులకే ఆత్మహత్య చేసుకోవడం తనను, ముఖ్యమంత్రిని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. "ప్రతి బిడ్డ ముఖ్యమే, ప్రతి ప్రాణం విలువైందే (ఎవ్రీ చైల్డ్ మ్యాటర్స్, ఎవ్రీ లైఫ్ మ్యాటర్స్). పిల్లల్లో ఏ చిన్న మార్పు కనిపించినా ఉపాధ్యాయులు గమనించాలి. వారిలో మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పిలుపునిచ్చారు. ఇందుకోసం త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఫెయిల్ (FAIL) అంటే 'ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్' అని పిల్లలకు నేర్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యారంగంపై చూపిస్తున్న శ్రద్ధను వివరిస్తూ, మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, నాణ్యత పెంచాలని ఆదేశించారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం, సావిత్రిబాయి పూలే వంటి మహనీయులను ఉదాహరణగా చూపుతూ, ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే అద్భుతాలు సృష్టించగలడని, విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దగలడని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు విద్యా పర్యటనలకు పంపి, అక్కడి ఉత్తమ విధానాలను ఇక్కడ అమలు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

# నా గురువు చేతిలో నేనూ దెబ్బలు తిన్నాను

మారిపోయింది. నేను సీఎంగా బాధ్యత చేపట్టిన తర్వాత మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టీచర్ నియామకం ముఖ్యమని చెప్పాను. కోర్టులో ఉన్న లిటికేషన్లను అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించాం. ఏడేళ్లుగా ఎంతో కష్టపడి చదివిన వారికి ఉద్యోగాలు వచ్చాయి. మాతృదేవోభవ, పితృదేవోభవ.. ఆ తర్వాత ఆచార్య దేవో భవ అనేది మన సంస్కృతి. మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత మన జీవితాన్ని నిర్దేశించేది గురువులే. మనకు చదువు చెప్పిన టీచర్‌ను ఎప్పటికీ మర్చిపోలేం. మీ ముందు కూర్చున్న విద్యార్థుల్లో శాస్త్రవేత్త, క్రీడాకారుడు, ఉండొచ్చు.. వారిని గుర్తించి ప్రోత్సహించాలి. విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్లోనే ఉంటారు.. మీ ప్రభావం చాలా ఉంటుంది. మన పిల్లలు పుస్తకాలు చదవాలి, అదే సమయంలో ప్రపంచాన్ని కూడా చదవాలి. ఇవి నేర్పే ఏకైక వ్యక్తి ఆ స్కూల్లో ఉండే టీచరే మాత్రమేనని గుర్తుంచుకోవాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఆ సమయంలో ఇంటర్నెట్ రెవల్యూషన్ వచ్చింది

'నేను ఈరోజు గురించి ఆలోచించను.. వచ్చే ముప్పై, నలభై ఏళ్ల గురించి ఆలోచన చేసి.. ఇప్పటి నుంచి పని మొదలు పెడతాను. నేను తొలిసారిగా సీఎం అయిన సమయంలో ఇంటర్నెట్ రెవల్యూషన్ వచ్చింది. నేను అది గుర్తించి ఐటీని ప్రమోట్ చేశాను. మంత్రి నారా లోకేశ్ విదేశాల్లో ఉన్న సమయంలో ఫోన్ బిల్లు లక్షల్లో వచ్చేది. చైనాను స్టడీ చేసి.. నాకు ఉన్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి కేంద్ర పెద్దలతో మాట్లాడాను. దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయ్ హయాంలో టెలి కమ్యూనికేషన్ సెంటర్‌లో డీ రెగ్యులేషన్ తీసుకువచ్చారు. ఆ ఒక్క నిర్ణయంతో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. నేడు ఏ మూలకు వెళ్లి తెలుగులో గట్టిగా మాట్లాడినా.. పది మంది మనవాళ్లు వస్తారు. నేడు హయ్యెస్ట్ ఇన్ క్యాపిటల్ చిరునామా తెలుగువారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు..

మా చదువులు వేరు.. ఇప్పుడున్న చదువులు వేరు..

'ఐటీ కూడు పెడుతుందా, సెల్‌ఫోన్ ఎవరికి కావాలి, పంపు సెట్ కావాలన్నారు. నేను సెల్‌ఫోన్ కావాలి, పంపుసెట్ కావాలని సమర్థించుకుని ముందుకెళ్లా. నేడు హైదరాబాద్ నాలెడ్జ్ ఎకానమీకి చిరునామా. మా చదువులు వేరు.. ఇప్పుడున్న చదువులు వేరు. అమెరికా అభివృద్ధి చెందిందంటే నాలెడ్జ్ ఉన్న వ్యక్తులను అక్కడకు ఆహ్వానించడం వల్లే సాధ్యమైంది. ఏషియన్ టైగర్స్ సింగపూర్, మలేషియాలు అభివృద్ధి చెందాయి. ఆ తర్వాత చైనా నలభై ఏళ్ల కృషితో అభివృద్ధి చెందింది. నేడు సాంకేతిక పరిజ్ఞానం ఎన్నో విధాలుగా అందుబాటులోకి వచ్చింది. పది, పదిహేనేళ్ల తర్వాత డిఫరెంట్ ఇండియాను మీరంతా చూడబోతున్నారు. అభివృద్ధి కోసం అనేక దేశాలు వంద, నలభై ఏళ్లు .. ఇరవై ఏళ్లల్లో మన దేశం అభివృద్ధి చెందుతుంది. 1990 ముందు కమ్యూనిజం, సోషలిజం అని మాట్లాడే వాళ్లం. ఆ తర్వాత పోటీతత్వం వచ్చింది.. అభివృద్ధి సాధ్యమైందని... కానీ విలువలు పడిపోయాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఫోన్ లేకుండా ఉండలేక పోతున్నారు..

'భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త ఉంటున్నారు.. కానీ ఫోన్ లేకుండా మాత్రం ఎవరూ ఉండలేక పోతున్నారు. టెక్నాలజీ, స్పిరిచువాలిటీ.. ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చు. కొత్తగా వస్తున్న మార్పులపై డిబేట్, డిస్కషన్ జరగాలి. ప్రపంచంలో భారతదేశ సంస్కృతి ది బెస్ట్. కుటుంబ వ్యవస్థ, మంచి చెడులను విశ్లేషించేది మన సంస్కృతే. ఎడ్యుకేషన్ పూర్తి అయినా.. కొత్తగా వారిని ట్రైన్ చేసుకునే పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది. ఎరోస్పేస్, డ్రోన్ సిటీ, డేటా సెంటర్ వంటివి అనేకం వస్తున్నాయి. మరోవైపు ఫార్మా పెద్ద ఎత్తున డెవలప్ అవుతుంది. లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ వంటివి వృద్ధి చెందుతున్నాయి. లోకేశ్ విద్యాశాఖ తీసుకుంటానని చెప్పినప్పుడు నేను కూడా చాలా ఆలోచించా. నాలెడ్జ్ ఎకానమీగా తీసుకుని అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పిన మాటలకు నేను ఆనందపడ్డాను. మరో 25 సంవత్సరాల్లో జనాభా పెరిగే దేశం ఒక్క భారతదేశమే. ఉత్తర భారతదేశంలో జనాభా పెరుగుతుంది.. దక్షిణ భారతదేశంలో కూడా ఇది జరగాలి. టీచర్లు కూడా ఈ అంశంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ఒకనాడు ఎయిడ్స్ గురించి నేనే మాట్లాడాను.. ఇప్పుడు జనాభా తగ్గిపోకుండా చూసుకోవాలి' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

తొలిసారిగా కౌన్సెలింగ్ పెట్టాం..

'175 మందిని నేడు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వారందరు చేసిన స్ఫూర్తివంతమైన పనులను పుస్తకాలుగా వేసి అందరికీ పంపిణీ చేయాలని సూచించాను. ఒకనాడు జిల్లా పరిషత్ చైర్మన్లు టీచర్ల ట్రాన్స్‌ఫర్లు నిర్ణయించేవారు. మీ పని తనమే మీ శ్రీరామ రక్ష అని భావించి తొలిసారిగా కౌన్సెలింగ్ పెట్టాం. మరింత వృద్ధి చేసి మీ మంత్రి లోకేశ్ మరికొన్ని మార్పులు తీసుకువచ్చారు. టీచర్లుగా మహిళలు బాగా చెబుతారనే 33శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చాను. తల్లికి వందనం, మధ్యాహ్నం భోజన పథకం ద్వారా పిల్లలు స్కూళ్లకు వస్తున్నారు. పాఠశాల వయసులో పిల్లలంతా బడిలోనే ఉండాలి, బయట కాదనే నినాదాన్ని తీసుకోవాలి. ఎలిమెంట్రీ నుంచి ఇంటర్, డిగ్రీ, యూనివర్సిటీల వరకు ఎడ్యుకేషన్ రీ బ్యాంకు చేయాల్సిన అవసరం ఉంది. యూనివర్సిటీల్లో చాలా కోర్సులు లేకుండా పోయాయి. రీసెర్చ్, పబ్లికేషన్ , ర్యాంకింగ్‌లో వెనుకబడిపోయాం. లైఫ్ లాంగ్ లెర్నింగ్ ప్రాసెస్ మన దగ్గర ఉండాలి' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

2027 నాటికి పూర్తి అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా ఏపీ ఉండాలి..

2027 నాటికి పూర్తి అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా ఏపీ ఉండాలి. 2047 నాటికి భారతదేశం మొదటి స్థానంలో ఉంటే, మన దేశంలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలి. ఆ సంకల్పం చేయాల్సిన ప్రదేశం పాఠశాల. అది సాధించేది మన గురువులు మాత్రమే అనే విషయం గుర్తుంచుకోవాలి. మైల్ స్టోన్స్ పెట్టుకుని ఇప్పటి నుంచే అందరూ పని చేయాలి. దశ, దిశ నిర్దేశించే బాధ్యత గురువులపైనే ఉంది. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలి.. అనవసరమైన విషయాలను మరిచిపోవాలి. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా మారాలి. తొమ్మిదోసారి ఎమ్మెల్యే, ఎక్కువ కాలం సీఎంగా ఉన్నా.. ఇంకా విద్యార్థిగా కొత్త విషయం నేనూ నేర్చుకుంటూనే ఉంటాను. మంత్రుల పని తీరుకు మార్కులు ఉన్నట్లే.. ఉపాధ్యాయులకు కూడా మార్కులు ఉంటాయి. నాయకుడు అంటే మంత్రులు కాదని... మీరే నాయకులు.. టీచర్లు బాగా ఆలోచన చేయాలి. లీడర్ షిప్ కాన్ క్లేవ్‌ను మా ఎమ్మెల్యేలు, ఎంపీలకు పెడుతున్నాం. ప్రతి పాఠశాల మోడల్ స్కూల్‌గా మారితే.. విద్యార్థులు రాణిస్తారు. విద్యార్థుల్లో క్రియేటివిటీని ఎప్పటికప్పుడు పెంచాలి. విద్యార్థులు మొన్న అసెంబ్లీలో మా ఎమ్మెల్యేల కన్నా అదరగొట్టారు. వారి డిబేట్స్ చూస్తే ముచ్చటేసింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఆపదలో పేద కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే బోడే ప్రసాద్



సెప్టెంబర్ 5,పెనమలూరు: అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వైద్య చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తోందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.7.09 లక్షల విలువైన ఎల్ ఓ సి పత్రాలను ఐదుగురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యం కారణంగా ఏ పేద కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకోకూడదని, డబ్బుల కొరతతో ఎవరి చికిత్సా ఆగిపోకూడదన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సి.యం.ఆర్.ఎఫ్ ను వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో వైద్య సహాయం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పెనమలూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు వందలాది కుటుంబాలకు సి.యం.ఆర్.ఎఫ్ ద్వారా వైద్య సహాయం అందించామని, ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో వారి పక్షాన నిలబడటమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అనుమోలు ప్రభాకర్ రావు, కోయ ఆనంద ప్రసాద్, పీత గోపీచంద్, తుమ్మల రామకుమార్, శొంఠి శివరాం ప్రసాద్, పాస్టర్ పి. మెతూషెల, రావేళ్ల వరుణ్‌కుమార్, కొండా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి కాలుష్యానికి కారణమైన ఏపీ పేపర్ మిల్‌పై ఉద్యమిస్తాం

సీరియస్ అయ్యారని పేర్కొన్నారు. పవన్ నిన్న చెప్పిన విధంగా గోదావరి కాలుష్యానికి కారణమైన ఈ పరిశ్రమపై ఉద్యమం చేయడానికి కూడా తాము వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ ఫ్యాక్టరీ నుంచి వచ్చే కాలుష్యంపై జాగ్రత్తలు తీసుకోవడానికి సంబంధిత యాజామాన్యానికి చాలా సమయం ఇచ్చామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు సహకరిస్తోంది..

ఇప్పటికీ ఈ పేపర్ మిల్ యాజమాన్యం ఎలాంటి జాగ్రత్తలు ఎందుకు తీసుకోవట్లేదని మంత్రి కందుల దుర్గేశ్ ప్రశ్నించారు. రాజమండ్రి కార్పొరేషన్‌కు ఈ ఫ్యాక్టరీ పన్నులు కట్టట్లేదని, కార్మికుల పొట్టకొడుతోందని ధ్వజమెత్తారు. కడియం పేపర్ మిల్లు యాజామాన్యం కూడా 70 మందిని రోడ్డును పాడేసిందని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు సహకరిస్తోందని.. కానీ ప్రజల జీవితాలతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ ఫ్యాక్టరీ సరైన నిర్ణయం తీసుకోపోతే ప్రజా ఉద్యమం వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ప్రజా ఉద్యమానికి తామే నాయకత్వం వహించినా ఆశ్చర్యపోవద్దని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

ఏపీ పేపర్ మిల్‌కు నోటీసులు ఇచ్చాం: కలెక్టర్ కీర్తి చేకూరి

ఏపీ పేపర్ మిల్ కాలుష్యంపై రాజమహేంద్రవరం కలెక్టర్ కీర్తి చేకూరి స్పందించారు. పరిశ్రమకు నోటీసులు ఇచ్చామని అన్నారు. న్యాయపరంగా ఫ్యాక్టరీపై చర్యలు తీసుకునేందుకు ముందుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఏపీ పేపర్ మిల్ రూ.17.34 కోట్ల బకాయిలు చెల్లించాలి: మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా

ఏపీ పేపర్ మిల్ బకాయిలపై రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడారు. ఈ పరిశ్రమ రాజమండ్రి నగరపాలక సంస్థకు రూ.17.34 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. ఈ యాజమాన్యం పన్ను బకాయిలు పూర్తిస్థాయిలో చెల్లించకుండా కోర్టును ఆశ్రయించిందని చెప్పారు. రాజమండ్రి నగరపాలక సంస్థ ఈ పరిశ్రమపై న్యాయపరంగా చర్యలు చేపట్టిందని అన్నారు. కోర్టు స్టే పేరుతో ఈ పేపర్ మిల్ యాజమాన్యం పన్నులను పూర్తిస్థాయిలో చెల్లించడం లేదని అన్నారు. ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం తీరుపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు.

# ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షం..

ఢిల్లీ, సెప్టెంబర్ 5 : దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాలను (ఎన్‌సీఆర్) శనివారం ఉదయం కూడా కుండపోత వర్షం ముంచెత్తింది. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమవడంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. వర్షాల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, విమాన సర్వీసులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు పలు సూచనలు జారీ చేశాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల విమాన సర్వీసులు ఆలస్యమయ్యే అవకాశం ఉందని, ప్రయాణికులు తమ విమాన ప్రయాణ స్థితిగతులను ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నీరు నిలిచి పోవడంతో విమానాశ్రయానికి చేరు కోవడానికి అదనపు సమయం పట్ట వచ్చని హెచ్చరించాయి. అయితే, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో విమాన రాకపోకలు ప్రస్తుతానికి సాధారణంగానే కొనసాగుతున్నాయని విమానాశ్రయ నిర్వహణ సంస్థ జీఎంఆర్ స్పష్టం చేసింది.

నగర పరిధిలోని కన్నాట్ ప్లేస్ ఔటర్ సర్కిల్, గీతా కాలనీ, అక్బర్ రోడ్ వంటి ప్రధాన ప్రాంతా లు జలమయమయ్యాయి. కన్నాట్ ప్లేస్‌లో మోటార్ల సాయంతో నీటిని తోడివేస్తున్నప్పటికీ, కొన్ని దుకాణాల్లోకి వర్షపు నీరు చేరింది. గ్రేటర్ నోయిడా, నోయిడా ప్రాంతాల్లోనూ భారీ వర్షపాతం నమోదైంది. ఈ వర్షాల ప్రభావంతో ఢిల్లీ వాసులకు ఉక్కపోత నుంచి ఉపశమనం లభించింది. నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రత 24.8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. అయితే, ఆదివారం నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని, సెప్టెంబర్ 7 నుంచి కేవలం తేలికపాటి జల్లులు మాత్రమే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# టాటా ప్రాజెక్టుతో బ్లూ కాలర్ ఉద్యోగాలు పెరుగుతాయి

సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడానికి తాము కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. ఏఐ అన్నింటినీ రీప్లేస్ చేస్తోందని.. కానీ బ్లూ కాలర్ జాబ్స్‌ను రీప్లేస్ చేయదని చెప్పారు. 2037 వరకు తామే తెలంగాణలో అధికారంలో ఉంటామని వెల్లడించారు. 2028 జూన్ 2వ తేదీన ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా టాటా సంస్థ కూడా ప్రయత్నాలు చేయాలని సూచించారు. టాటాకు అవసరమైన అన్ని సదుపాయాలు, అనుమతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం

వెల్లడించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ఒక్కటైనప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వణుకుతున్నాయని అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. అధికార బలాన్ని ఉపయోగించి స్థానిక సమరాన్ని వాయిదా వేసేందుకు, ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు కూటమి నేతలు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని, ఈ స్థానిక ఎన్నికల ఫలితాలతో తమ అసలు రంగు బయటపడుతుందనే భయంతోనే కూటమి నాయకులు జంకుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# విద్యార్థులు భవిషత్తును బంగారు బాటలుగా తీర్చిదిద్దుతున్న గురువులు దైవంతో సమానం

**- సమాజ ప్రగతికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయులు సేవలు చిరస్మరణీయం, అభినందనీయం**
**- భారతరత్న భారత మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వారికి ఘననివాళులు**
**- ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు**
**- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**









ఏలూరు, సెప్టెంబరు 05, నేటి శుభోదయ ::: జిల్లా పరిషత్తు సమావేశం మందిరంలో శనివారం భారతరత్న భారత మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లు పూలదండలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రార్ధన గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 33 మంది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు, శాలువాలు, పండ్లను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును బంగారుబాటలుగా తీర్చిదిద్దుతున్న గురువులు దైవంతో సమానం అని, గురుపూజా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ఎంతో పవిత్రమైన దినం అని, ఆదర్శ గురువులు భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయులు అన్నారు. ఆదర్శ ఉపాధ్యాయులుగా, ఉపరాష్ట్రపతిగా అనంతరం రాష్ట్రపతిగా పనిచేసి విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు ఈ రోజు పుట్టినరోజుని మనందరం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు జ్ఞానాన్ని అందించి సంఘంలో ఒక గౌరవనీయ వ్యక్తిగా తీర్చిదిద్దడంలో గురువులు పాత్ర అపారమైనదని అన్నారు. విద్యార్థులకు కేవలం చదువు, జ్ఞానం మాత్రమే కాకుండా సమాజంలో జీవించడానికి కావలసిన సోషల్ స్కిల్స్, ధైర్యము, సహనం, ఓర్పు ఇలాంటి ఎన్నో అమూల్యమైనవి మీచేతులు మీదగా విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాపథకాలు విద్యార్థులకు అందించుటలో మీ పాత్ర కీలకం అన్నారు. ప్రతి విద్యార్థికి ఒక్కొక్క ప్రతిభ ఉంటుందని దాన్ని గ్రహించి వారిని విద్యావంతులు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర అమూల్యమైనది అన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చక్కగా తింటున్నారు అంటే ఉపాధ్యాయులు కృషి అభినందనీయమని అన్నారు. బడి మానివేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించడంలో, ప్రత్యేక క్లాసులు నిర్వహించి పదవతరగతిలో మంచి ఫలితాలు సాధించటం ఏలూరు జిల్లా ఉపాధ్యాయులు కృషి చాలా ఉందని, ఇదే స్పూర్తితో భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించేలా కలిసికట్టుగా కృషిచేద్దామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు విలువలు నేర్పించడం చాలా అవసరమని అన్నారు. క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అందిస్తూ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సేవలు అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత నిబద్ధతతో పనిచేసే స్ఫూర్తి కలుగుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో ఉపాధ్యాయులు వృత్తి ఒక్కటే ఉన్నత గౌరవం పొందేదిగా ఉందన్నారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా, సత్ప్రవర్తన కలిగిన వారీగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. తల్లిదండ్రులు తర్వాత అంతే స్థాయిలో ఉపాధ్యాయులుపై గౌరవం ఉంటుందన్నారు. విద్యార్థి దశలో మంచి కన్నా చెడును త్వరగా గ్రహిస్తారని ఈ విషయాన్ని గమనించి మంచి మార్గం వైపు మళ్ళించాలన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు విషయ పరిజ్ఞానాన్ని నేర్పించి వారు ఆకలింపు చేసుకునేలా గురువులు తీర్చిదిద్దాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి) మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు తర్వాత మనల్ని సరైన మార్గంలో నడిపించేది గురువు ఒక్కరేనని అన్నారు. ఆ గురువుకి మనమందరం కూడా శిరస్సు వంచి నమస్కరించాలని అన్నారు. గురువు అంటే దైవంతో సమానం అని, విద్యార్థికి సరైన నడకని బాటని వేసి మంచి సంస్కృతి సంప్రదాయాలను అలవర్చి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే గురువు పాత్ర చాలా అమోఘమైనదని అన్నారు. మీరు కూడా పిల్లలకి మంచి భవిష్యత్తుపై నిరంతరం శ్రమించాలని, గురువు అంటే దైవం అనే భావం కలిగే విధంగా మీరు ప్రవర్తించాలని కోరారు. విద్యార్థులు ఉన్నస్థితి నుండి ఉన్నతికి తీర్చిదిద్దడంలోనే ఉపాధ్యాయులు పాత్ర కీలకం అని అందుకే మంచి గుర్తింపు పొందుతారన్నారు. మనకు ఎంత ఆధునిక టెక్నాలజీ వచ్చినను మనకు అర్థమయ్యేలా తెలియజేప్పేది గురువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, పరీక్షలు నిర్వహణ సహాయ కమీషనరు ఆర్.ఆశ, ఉప విద్యాశాఖ అధికారులు డా.పి. యస్.సుధాకర్, యన్.రవీంద్ర భారతి, జిల్లా పరిషత్తు, విద్యాశాఖ అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో కేసీ కెనాల్ కు నీటి విడుదల







నంద్యాల, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల, మల్యాల ఎత్తిపోతల పథకం ల నుంచి కర్నూలు - కడప (కేసీ కెనాల్ ) కు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు నీటి విడుదల చేసినట్లు ముచ్చుమర్రి టీడీపీ నాయకులు కాటం వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అనుచరులు, ముచ్చుమర్రి గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు కాటం. వెంకటరామిరెడ్డి, ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి.నాగరాజుల, ముచ్చుమర్రి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ నాగభూషణం, సుబ్బారావు, బాల నారాయణ, ఆంజనేయ నగర్ రవి ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగా జనం తరలిరావడంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద కృష్ణమ్మకు కుంకుమ, పసుపు, గాజులు, వడిబియ్యం కొత్త చాటలో పెట్టి సారే సమర్పించి, కృష్ణమ్మ జలహారతి ఇచ్చి కేసీ కెనాల్ కు నీటి విడుదల చేశారు. కేసి కెనాల్ డి ఈ ఈ ప్రసాద్, ఏ ఈ ఈ లు వీరమ్మ, శ్రీనివాస నాయక్ లు మాట్లాడుతూ శనివారం ఉదయం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి నీటి విడుదలకు ఉన్నతాధికారులు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి రెండు మోటార్ల ద్వారా 480 క్యూసెక్కులు, మల్యాల ఎత్తిపోతల పథకం ఒక మోటారు ద్వారా 325 క్యూసెక్కుల నీరు, మొత్తం 805 క్యూసెక్కుల నీరు కర్నూలు- కడప (కేసీ కెనాల్) కు విడుదల చేయడం జరిగిందన్నారు. కేసీ కెనాల్ కు వదిలిన నీరు కేవలం తాగునీటి అవసరాలకే అన్నది మరువవద్దని, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కూడా తాగునీటి అవసరాలకే కేసీ కెనాల్ కు నీటి విడుదలకు ఆదేశించినట్లు కేసీ కెనాల్ డి ఈ ఈ ప్రసాద్ స్పష్టం చేశారు.

# ఏపీలో స్థానిక ఎలక్షన్ సమరానికి ముందడుగు, మూడు దశల్లో మున్సిపల్ వార్డుల డీలిమిటేషన్

అమరావతి, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ :ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా మరో కీలక ప్రక్రియ ముందుకు సాగుతోంది. ఈ ఎన్నికల నేపథ్యంలో వార్డుల పునర్విభజనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల హద్దులను పునర్వ్యవస్థీకరించే ప్రక్రియను పూర్తి చేసేందుకు మున్సిపల్ శాఖ టైమ్‌లైన్ రూపొందించింది. మొత్తం 39 పట్టణ స్థానిక సంస్థల్లో దశలవారీగా డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. మొదటి దశలో 26 పట్టణ స్థానిక సంస్థల్లో డీలిమిటేషన్ ప్రక్రియకు సెప్టెంబర్ 3ను గడువుగా నిర్ణయించారు. పార్వతీపురం, సాలూరు, నర్సీపట్నం, విజయవాడ, రామచంద్రాపురం, జగ్గయ్యపేట, మాచర్ల, వినుకొండ, సత్తెనపల్లి, మార్కాపురం, చీరాల, చిత్తూరు, అనంతపురం, కర్నూలు తదితర పట్టణాలు ఇందులో ఉన్నాయి. తొలి విడతలో తిరుపతి సహా మరిన్ని పట్టణాలు కూడా ఉన్నాయి. వాటిలో ప్రొద్దుటూరు, రాయచోటి, రాయదుర్గం, పుట్టపర్తి, బద్వేల్, నగరి, పుత్తూరు, కదిరి, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, పలమనేరు, తిరుపతి వంటి పట్టణాల్లోనూ సెప్టెంబర్ 3 నాటికి వార్డుల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేసేలా షెడ్యూల్‌లో పేర్కొన్నారు రెండో దశలో సెప్టెంబర్ 8 కీలకంగా మారింది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఏలూరు, మచిలీపట్నం, పెడన, పిఠాపురం, ఒంగోలు, గుంటూరు, కడప, ధర్మవరం, తాడిపత్రి, నంద్యాలల్లో ఆ తేదీ నాటికి డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఇక మూడో దశలో చిలకలూరిపేట, నెల్లూరు పట్టణ స్థానిక సంస్థల్లో సెప్టెంబర్ 15 నాటికి వార్డుల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు. దీంతో 39 పట్టణ స్థానిక సంస్థల్లో డీలిమిటేషన్ ప్రక్రియను దశలవారీగా పూర్తి చేసేలా మున్సిపల్ శాఖ కార్యాచరణ రూపొందించింది

**సెప్టెంబర్ 3, 8, 15.. మూడు కీలక తేదీలు**

మొత్తంగా 39 పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియను మూడు దశల్లో పూర్తి చేయాలని షెడ్యూల్ ఖరారైంది. తొలి దశకు సెప్టెంబర్ 3, రెండో దశకు సెప్టెంబర్ 8, చివరి దశకు సెప్టెంబర్ 15ను గడువుగా నిర్ణయించారు. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తవుతున్న కొద్దీ స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో తదుపరి ప్రక్రియలకు మార్గం సుగమం కానుంది.

# "ఏపీ నిట్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**- గురువుల మార్గదర్శకత్వంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ - ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి"**



తాడేపల్లిగూడెం,సెప్టెంబర్ 5 (నేటి -శుభోదయ) ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనని తెలిపారు.గురువుల బోధన, మార్గదర్శకత్వం, విలువలతో కూడిన విద్య విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, వారి లక్ష్యసాధనకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని చెప్పారు. సమాజ అభివృద్ధికి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, మంచి విలువలు కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గురువుల వద్ద గురుభక్తితో విద్యను అభ్యసించి, దేశాభివృద్ధికి విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు. భారత దేశానికి తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా విశేష సేవలందించిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గురువుల సేవలను స్మరించుకోవడంతో పాటు వారి విలువలను విద్యార్థులు ఆచరించాలని సూచించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి అసోసియేట్ డీన్, ఆచార్యులు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు.డాక్టర్ శీనివాసన్, డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్, డాక్టర్ నిషా అమర్నాథ్ జొన్నియా, డాక్టర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఏ పనికైనా ఏడాదే టార్గెట్ : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- ఎంపీ లాడ్స్ పనులు వేగవంతం చేయండి - ఏ పనైనా మంజూరు చేసిన ఏడాది లోపు పూర్తికావాలి
- బీసీ హాస్టల్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు తయారు చేయండి - సమీక్షా సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్





ఏలూరు, సెప్టెంబర్ 05, నేటి శుభోదయ ::: ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన పనులు, వాటి పురోగతిపై శనివారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో అధికారులతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గత రెండేళ్లలో మంజూరు చేసిన పనులలో కొన్ని ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై ఈ సందర్భంగా ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ లాడ్స్ నిధులపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నోట్ ను ప్రస్తావించిన ఎంపీ, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు తాను ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ అనుమతులు ఇస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ డేటాలో తక్కువగా చూపిస్తున్న విషయం పై ఆరా తీశారు. పనులు పూర్తిచేసినప్పటికీ కొన్ని పనులను ఆన్లైన్ లో సబ్మిట్ చేయకపోవడం వల్ల డేటాలో తక్కువగా చూపిస్తోందని అధికారులు ఎంపీకి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుమతులు ఇచ్చిన ఆర్వో వాటర్ ప్లాంట్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దెందులూరు అప్పన్న వీడు లో ప్రతిపాదించిన మల్టీపర్పస్ హాల్, వాషర్ మెన్ హాల్, ద్వారకాతిరుమల మల్టీపర్పస్ హాల్, టీ నర్సాపురం ఎస్సీ మల్టీపర్పస్ హాల్‌హా పనుల పురోగతిపై ఎంపీ ప్రశ్నించగా, ఈ ఏడాది డిసెంబర్ నాటికి వీటి పనులు పూర్తవుతాయని అధికారులు సమాధానం ఇచ్చారు. ఏలూరు నగరంలోని శిథిలావస్థకు చేరిన లైబ్రరీ బిల్డింగ్‌హా స్థానంలో కొత్తగా బిల్డింగ్ నిర్మాణం, ఇతరహా సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదన తయారు చేయాలని, అదేవిధంగా బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు తయారు చేసి ఇస్తే వాటికి కేటాయింపులు చేస్తానని ఎంపీ చెప్పారు. నిధులు సరిపోకపోతే అవసరమైతే రాజ్యసభ సభ్యుల నుంచి కొన్ని నిధులను, సిఎస్ఆర్ నిధులను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని, అయితే మంజూరు చేసిన ఏడాదిలోపు పనులు పూర్తిచేసేందుకు విధిగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపీ ఆదేశించారు.



## పుట్టా మహేశ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన పులి శ్రీరాములు

ఏలూరు, సేప్టెంబర్ 5,నేటి శుభోదయం : సీతా పురం కాలనీ 4వ, రోడ్ లో నూతన క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ కు కేంద్ర ప్రభుత్వ ఐటిసి మాజీ సభ్యులు పులి శ్రీరాములు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాడు నూతన కార్యాలయం లో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ ను కలసిన పులి శ్రీరాములు పట్టు కండువా తో సత్కరించారు.

## ఏలూరు ఎపి డబ్ల్యు జెఫ్ నూతన కమీటీ కీ శుభాకాంక్షలు తెలిపిన పులి శ్రీరాములు



ఏలూరు, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ: ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గానికి కేంద్ర ప్రభుత్వ టిఏసి మాజీ సభ్యులు పులి శ్రీరాములు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం హక్కుల పరిరక్షణ, ఐక్యత కోసం ఎపీ డబ్ల్యు జేఫ్ నూతన కమిటీ కృషిచేయగలదని పులి శ్రీరాములు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ లో మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు.

# క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో సత్తా చాటిన ఎస్ఆర్ఐటీ

- 78 మంది ఎస్ఆర్ఐటీ విద్యార్థులకు టీసీఎస్‌లో ఉద్యోగాల జాతర






అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 05 నేటి శుభోదయ అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిధిలోని శ్రీ రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటీ) కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో సత్తా చాటారు. ప్రముఖ గ్లోబల్ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్వహించిన నియామక ప్రక్రియలో కళాశాలకు చెందిన 78 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు.టీసీఎస్ నియామక ప్రక్రియలో ప్రైమ్ విభాగం కింద 18 మంది విద్యార్థులు రూ.9.08 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్‌సీ నుంచి 7 మంది, సీఎస్ఎం నుంచి 5 మంది, ఈసీఈ నుంచి 4 మంది, ఈఈఈ నుంచి ఇద్దరు ఉన్నారు.అదేవిధంగా డిజిటల్ విభాగం కింద 32 మంది విద్యార్థులు రూ.7.09 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్‌సీ నుంచి 13 మంది, సీఎస్ఎం నుంచి 12 మంది, ఈసీఈ నుంచి 7 మంది ఉన్నారు.నింజా విభాగం కింద మరో 28 మంది విద్యార్థులు రూ.3.4 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. వీరిలో సీఎస్‌సీ నుంచి 9 మంది, సీఎస్ఎం నుంచి నలుగురు, ఈసీఈ నుంచి ఆరుగురు, ఈఈఈ నుంచి ఏడుగురు, ఎంఈసీ నుంచి ఇద్దరు ఉన్నారు.ఒకే సంస్థలో కళాశాలకు చెందిన 78 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్, ఇంటర్వ్యూ శిక్షణ అందిస్తున్నామని సాంబశివారెడ్డి తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, అధ్యాపకుల కృషి, ప్లేస్‌మెంట్ విభాగం అందించిన ప్రత్యేక శిక్షణతోనే ఈ విజయాన్ని సాధించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ కంపెనీల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ, కళాశాల వైస్ ప్రెసిడెంట్ డా. ఎం. రంజిత్ రెడ్డి, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ విభాగం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులే సమాజానికి దిక్సూచి




పులిచెర్ల, సెప్టెంబర్ 5,(నేటి శుభోదయ) : సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీవాణి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి పాదపూజ చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు గురువుల బోధనలను శ్రద్ధగా పాటించి మంచి పౌరులుగా ఎదగాలని శ్రీవాణి ఆకాంక్షించారు.

## పోతుల వరలక్ష్మికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు




యాడికి సెప్టెంబర్ 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని నెంబర్ 4 ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న స్కౌట్ మాస్టర్ పోతుల వరలక్ష్మి జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయిని అవార్డుకు ఎంపికయ్యారు. స్కౌట్ విభాగంలో ఆమె కనబరిచిన అత్యుత్తమ పనితీరును గుర్తించిన జిల్లా ఉ న్నతాధికారులు, స్కౌట్ అధికారులు ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. 2008 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయురాలిగా విధుల్లో చేరిన వరలక్ష్మి, వివిధ మండలాల్లో సేవలు అందించి గత ఏడాది యాడికి నెంబర్ 4 ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చారు. నాటి నుంచి పాఠశాలలో స్కౌట్ యూనిట్‌ను అత్యంత క్రియాశీలకంగా, సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. వరలక్ష్మికి జిల్లా ఉ త్తమ ఉపాధ్యాయిని అవార్డు రావడం పట్ల మండల విద్యాశాఖాధికారులు (ఎంఈఓలు), పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

# "శక్తి కేంద్రాలు మరింత పటిష్టం చేయాలి లిబూత్ లు నవీకరించాలి -బిజెపి నేతలు పిలుపు"




తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ) భారతీయ జనతాపార్టీ తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలోని శక్తి కేంద్రాలు పోలింగ్ బూత్ కమిటీలు నవీకరించి నూతన కమిటీల జాబితాలను సత్వరం సిద్ధం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను కోరారు. బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారి పట్టణ సమావేశానికి దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా పోలింగ్ బూత్ కమిటీలు మరింత పటిష్టం చేసి జాబితాలను తమకు చేయాలన్నారు. శక్తి కేంద్రాల బాధ్యులు కమిటీలు పై శ్రద్ధ వహించాలనికోరారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా పట్టణ పరిధిలోని రోలింగ్ బూత్ కమిటీ లను నవీకరించి ఎన్నికలకు సిద్ధం చేయాలని సూచించారు. కమిటీలు ఏర్పాటు చేసి శక్తి కేంద్రాల సమన్వయంతో జాబితాలో పట్టణ కమిటీకి అందజేయాలన్నారు. ఎన్నికల జాబితాల సవరణ కార్యక్రమం బిఎల్ ఏ-1పాటే నాగేశ్వర రావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాల సవరణ అనంతరం పోలింగ్ బూత్ ల సంఖ్య పెరుగుతుందన్నారు. ఇశీదుకు అనుగుణంగా శక్తి కేంద్రాల సంఖ్య పెరుగుతుందన్నారు. దీన్నిబట్టి స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావాలని పేర్కొన్నారు. మరో బిఎల్ఏ-1 బిజెపి పట్టణ పూర్వాధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన పోలింగ్ బూత్ ల సంఖ్యకు అనుగుణంగానే శక్తి కేంద్రాలు ఏర్పాటు అవుతాయని అన్నారు.వీటి సంఖ్యను బట్టే ఎన్నికల్లో పనిచేయడం జరుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు కోట రాంబాబు, ఓబిసి. మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారిశెట్టి నరసింహ మూర్తి సూచనలు చేశారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,రొక్కాల నాగబుజ్జి,ఎస్సి మోర్చా జిల్లా నాయకులు వి ఆర్ వి ఎల్ నారాయణ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి తుట్టగుంట కృష్ణకుమారి, కర్రి విజయకుమారి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి, అచ్యుత దుర్గప్రసాద్,పిన్నింటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం




ఏలూరు, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ : చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు ప్రైవేటు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం ఏలూరు అన్నే భవనంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతుల సమస్యలపై ఆయన మాట్లాడారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసిత రైతులను ఎంత కాలం మోసం చేస్తారని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీ అమలు చేయకుండా దగా చేశాయని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రాలు అందజేస్తున్నారే తప్ప రైతుల సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వినతి పత్రాలను చెత్తబుట్టలో వేస్తోందని, రైతుల సమస్యల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. భూ నిర్వాసిత రైతులకు పరిహారం ఇచ్చేందుకు కొత్త నోటిఫికేషన్ జారీ చేసి 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలని, ప్రస్తుత ప్రైవేట్ మార్కెట్ భూమి ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది

**-ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ - పదవ తరగతిలో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలి.. - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.. -నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..**



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 05 : నేటి శుభోదయ : గతంలో ఉపాధ్యాయులకు సరైన గౌరవం దక్కలేదని, కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి నేతృత్వంలో ఉపాధ్యాయులకు తిరిగి గౌరవాన్ని, గుర్తింపును తీసుకొచ్చారని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ లు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్) కళాశాలలోని డ్రామా హాల్ లో శనివారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం (గురు పూజోత్సవం), జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించగా.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, విద్యా శాఖ ఆర్జెడి శామ్యూల్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్, రాష్ట్ర లేబర్ అండ్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల , వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, యాదవ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, పలు శాఖల రాష్ట్ర డైరక్టర్ లు, డిఈఓ అయూబ్ హుస్సేన్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఉత్తమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 67 మంది ఉపాధ్యాయులకు ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, తదితరులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా

ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ లు

మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా పని చేసిన చరిత్ర ఆర్ట్స్ కళాశాలకు ఉందన్నారు. అలాంటి చోట గురుపూజోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులంటేనే సమాజంలో ఒక గౌరవం అని, అమ్మా నాన్నల తర్వాత ఒక గౌరవం తీసుకొచ్చే వ్యక్తి అని పేర్కొన్నారు. ఐఏఎస్ గానీ, ఒక స్టూడెంట్ గానీ, సుప్రీంకోర్టు జడ్జి గానీ, పొలిటీషియన్ గానీ ఎవరైనా ఉపాధ్యాయుడి శిష్యుడేనన్నారు. గతంలో టీచర్స్ అంటే గౌరవం ఉండేది కాదని.. మద్యం షాపుల ముందు, అలాగే బాత్రూమ్‌ల ముందు నిలబెట్టించి, ఫోటోలు కొట్టి పంపించిన రోజులు ఎవరూ మర్చిపోలేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు ఒక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ఉపాధ్యాయులకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. టీచర్స్ కి, స్టూడెంట్ కి ఒక అనుసంధానంగా, పేరెంట్స్ కి ఒక అనుసంధానంగా మెగా పిటిఎంలు నిర్వహిస్తున్నారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కేవలం 148 రోజుల్లోనే భర్తీ చేశారన్నారు. గతంలో మధ్యాహ్న భోజనం పాఠశాలల్లోనే ఉండేదని.. కానీ ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు గత ఏడాది కాలంలో బాగా పని చేసిన కారణంగా.. ఒక్క అనంతపురం జిల్లాలోనే దాదాపు 4వేల మంది ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గత 30 ఏళ్ల నుంచి కొన్ని పాఠశాలలు కేవలం 7వ తరగతి వరకే ఉండేవని.. అలాంటి స్కూల్స్ ని మంత్రి నారా లోకేష్ సహకారంతో అప్ గ్రేడ్ చేశామని.. దాని వలన దాదాపు 84 ఉపాధ్యాయులు అదనంగా వచ్చారని తెలిపారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే సూక్తులు ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైనవని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని పేర్కొన్నారు. అనాది కాలం నుండి గురువుల శిక్షణలోనే రాజులు, గొప్ప నాయకులు తయారయ్యారని, విజ్ఞానాన్ని అందించి దేశానికి అత్యుత్తమ పౌరులను అందించేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు, పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు కేవలం భవనాలు మాత్రమే కావని, అవి విజ్ఞాన గనులని, ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ ద్వారా 16,000 పోస్టుల భర్తీ ప్రక్రియతో పాటు, రాబోయే రోజుల్లో మరో మూడు డీఎస్సీలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. టెట్ పరీక్షలకు సంబంధించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పార్లమెంట్ లోనూ మాట్లాడడం జరిగిందని, ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ విధానాల ద్వారా ఉపాధ్యాయులకు పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం మద్దతుగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలు కీలక ల్యాండ్‌మార్క్‌గా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ గతేడాది ఉపాధ్యాయుల కృషి వల్ల 10వ తరగతి పరీక్షల్లో పది శాతం ఎక్కువ ఫలితాలు సాధించారని, ప్రత్యేక దృష్టి పెట్టి వచ్చే ఏడాది 90, 95 శాతం ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పెరగడం జరిగిందని, ఉపాధ్యాయులు 30, 35 వేల మంది పిల్లల ఇంటికి వెళ్లడం జరిగిందని, సుమారు 4 వేల మంది విద్యార్థులు ప్రయివేటు నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం జరిగిందన్నారు. పబ్లిక్ ఎడ్యుకేషన్ కాపాడడం చాలా ముఖ్యమని, వచ్చే ఏడాది 10 వేల మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు తీసుకురావాలని, పదవ తరగతిలో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని, అందరూ కలిసి పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారన్నారు. టెట్ నిర్వహణ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే జరుగుతోందని, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. అనేక వేల సంవత్సరాల నుంచి ప్రపంచానికే విద్యనందించిన చరిత్ర భారతదేశానికి ఉందన్నారు. రోజు రోజుకు సాంకేతికత పురోగతి సాధిస్తూ ముందుకు పోతున్న పరిస్థితుల్లో ఉపాధ్యాయులు కూడా ఆ టెక్నాలజీని, ఆ విషయ పరిజ్ఞానాన్ని అప్‌డేట్ చేసుకొని పిల్లలకు నిరంతరం కూడా కొత్త కొత్త విషయాలను తెలియజెప్పాల్సిన బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గురువే దైవంగా భావించే ఈ దేశ సంస్కృతి.. గురు స్థానంలో ఉండడం చాలా సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యాడికి పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు





యాడికి సెప్టెంబర్ 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సి) ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అభా) కార్యక్రమం ద్వారా అమలు చేస్తున్న ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈహెచ్ఆర్) పైలట్ ప్రాజెక్ట్ పురోగతిపై అక్కడి వైద్యులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డిలతో కలిసి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.పౌరుల డిజిటల్ ఐడీ నమోదు, వారి వైద్య చరిత్ర, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నమోదు ప్రక్రియను, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను జిల్లా వైద్యాధికారి స్వయంగా పరిశీలించారు. ప్రాథమిక వైద్య స్థాయిలో డిజిటల్ ఆరోగ్య సేవల అమలును మరింత వేగవంతం చేయడం, బలోపేతం చేయడంపై స్థానిక వైద్యులతో చర్చించారు. అనంతరం వార్డును సందర్శించి, అక్కడ ఉన్న బాలింతలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి ఆరా తీశారు. అలాగే పిహెచ్‌సిలోని నిల్వ ఉన్న మందుల రికార్డులను, ల్యాబ్ రికార్డులను నిశితంగా తనిఖీ చేశారు. రోగ నిర్ధారణ పరీక్షలు వేగవంతంగా చేసి, రోగులకు నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ కుమార్, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డితో పాటు ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## “మహిళాసాధికారతపై పీ.హెచ్‌డీ సాధించిన డా. జగన్నాథం విజయబాబు”



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ) స్థానిక డి.ఆర్. గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్థికశాస్త్ర అధ్యాపకుడు జగన్నాథం విజయబాబు పి.హెచ్.డి. పట్టాను సాధించారు. “స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా సాధికారత – నూతనంగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లాలో ఒక అధ్యయనం” అంశంపై పరిశోధన చేసి ఆయన కర్నూలు లోని రాయలసీమ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఆమేరకు రాయలసీమ విశ్వవిద్యాలయం సెప్టెంబర్ మూడవ తేదీన నోటిఫికేషన్ జారీ చేసింది. నూతనంగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక, సాధికారత స్థాయిలలో వచ్చిన మార్పులను విజయబాబు అధ్యయనం చేశారు. మహిళల స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు, వారి జీవనోపాధి, ఆదాయాభివృద్ధి, మహిళల నిర్ణయాధికారం వంటి అంశాలను ఆయన తన అధ్యయనంలో విశ్లేషించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శ్రీమన్నారాయణ ఈ సందర్భంగా డా. జగన్నాథం విజయబాబును అభినందించారు. సామాజిక ప్రాధాన్యం కలిగిన మహిళా సాధికారిత అంశంపై పరిశోధన చేయడం విశేషమని అన్నారు. ఈ పరిశోధన విద్యార్థులకు, సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు డా. జగన్నాథం విజయబాబును అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేపట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కేంద్ర గ్రంథాలయం లో ఘనంగాఉపాధ్యాయ దినోత్సవం





అనంత పురం సెప్టెంబర్ 05 నేటి శుభోదయ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ ఆధ్వర్యంలో కేంద్ర గ్రంథాలయం అనంతపురం నందు తేదీ:05.09.2026న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడమైనది. తదుపరి వారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నతమైన భారత రాష్ట్రపతిగా సేవలందించిన మహానుభావుడనినేడు ప్రతి ఉపాధ్యాయుడు ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. తెలియజేశారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ గ్రంథాలయాధికారి పి. కమ్మన్న , అసిస్టెంట్ లైబ్రరియన్ డి. గోవిందు, గ్రంథాలయ అధికారి కిరణ్ రికార్డు అసిస్టెంట్ జీవన, శిరీష కుమారి, సరస్వతమ్మ నాగరాజు నాగభూషణ,తదితరులు పాల్గొన్నారు.

## రాయలచెరువు పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు



యాడికి సెప్టెంబర్ 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సి) పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అభా) ద్వారా అమలు చేస్తున్న ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈహెచ్ఆర్) పైలట్ ప్రాజెక్ట్ పురోగతిపై అక్కడి వైద్యులు డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్యలతో కలిసి సమీక్ష నిర్వహించారు. పౌరుల డిజిటల్ ఐడీ నమోదు, వారి వైద్య చరిత్ర, దీర్ఘకాలిక వ్యాధుల వివరాల నమోదు ప్రక్రియను, ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డులను జిల్లా వైద్యాధికారి స్వయంగా తనిఖీ చేశారు. గ్రామీణ స్థాయిలో డిజిటల్ ఆరోగ్య సేవల అమలును మరింత సమర్థవంతంగా బలోపేతం చేయడంపై స్థానిక వైద్యులతో చర్చలు జరిపారు. అలాగే పిహెచ్‌సిలోని ల్యాబ్ రికార్డులను, మందుల నిల్వ రికార్డులను నిశితంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ కుమార్, వైద్యులు డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్యతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.





# మార్కెట్ యార్డ్ రూపురేఖలు మారుస్తా

### - ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని సి ఎం దృష్టికి తీసుకెళ్లా

### - మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి

అనంత పురం బ్యూరో సెప్టెంబర్05 నేటి శుభోదయ : అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ రూపురేఖలు మారుస్తానని ,మార్కెట్ యార్డు కు ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు. శనివారం అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లవి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా ఎన్నికైన తర్వాత ఎనిమిది నెలల కాలంలో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ఎంతో కృషి చేసామన్నారు.గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లు రైతులకు తెలియదన్నారు. మార్కెట్లో రైతుల కోసం షెడ్డును ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం సంత, భోజన ఏర్పాట్లు గురించి రైతులతో చర్చించడం జరిగిందని ఆమె తెలిపారు.

# ఆలయ పునఃప్రతిష్ఠకు నాగదేవతా విగ్రహాల విరాళం

### -స్పటిక లింగ ప్రతిష్ఠ కరపత్రాల విడుదల



యాడికి సెప్టెంబర్ 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థాన పునఃప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా నాగదేవతా విగ్రహాల ఏర్పాటు కోసం వసంతం ఆంజనేయులు, చౌడమ్మ దంపతులు రూ. 22,001 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి, ప్రతిష్ఠ కార్యక్రమాలకు తమవంతు ఆర్థిక సహకారం అందించిన దంపతులను ఆలయ నిర్వాహకులు, అభివృద్ధి కమిటీ సభ్యులు అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి స్పటిక లింగ ప్రతిష్ఠ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కర పత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించే ప్రతిష్ఠ మహోత్సవంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో గుండా నాగరాజు, రామాంజనేయులు, కె. రఘునాథ్, దేవేంద్ర, వెంకటరంగడు, లింగం చంద్రశేఖర్, కుండా లక్ష్మీనారాయణ, ఈరన్న, రావు సురేష్, మంజునాథ్, చంద్రమౌళి, గుండా నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నిరంతరము ప్రవహించే సెలయేరులాంటివారు

### - బి.ఏ అండ్ కే.ఆర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం





మద్దిపాడు, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ : స్థానిక బి.ఏ అండ్ కే.ఆర్ కళాశాలలో శనివారం గురుపూజోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి, డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు విచ్చేశారు. ముందుగా వారు భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేతలు మాట్లాడుతూ... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. "ఒక సాధారణ కుటుంబంలో జన్మించి, తన అపారమైన జ్ఞానంతో విశ్వవిద్యాలయ ఉపకులపతిగా, రాజనీతిజ్ఞునిగా, భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి. ఆయన భారతదేశ కీర్తిప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పిన యుగపురుషుడు" అని కొనియాడారు. అనంతరం వారు ఉపాధ్యాయుల విశిష్టతను వివరిస్తూ... "ఉపాధ్యాయులు నిరంతరము ప్రవహించే సెలయేరులాంటివారు. సెలయేటిలో పాత నీరు పోయి కొత్త నీరు ప్రవహించినట్లే, అధ్యాపకులు కూడా పాత పరిజ్ఞానానికే పరిమితం కాకుండా ఎప్పటికప్పుడు సమాజంలో వస్తున్న నూతన మార్పులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సేకరించి, కొత్త జ్ఞానాన్ని ఆర్జించాలి. ఆ నూతన విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి'' అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రాజశేఖర్, అధ్యాపకులు జి.వి. సుబ్బమ్మ, ఐ. సాయి చరిత, ఎస్. కవిత, షేక్ షమ్మీర్, టి. అనిల్, ఎస్. వనజ, ఎస్. కోటేశ్వరమ్మలతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ వ్యక్తి భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్

### - సమాజానికి ఉపాధ్యాయులే ఆదర్శంగా నిలవాలి

### - విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

### - జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె

### - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 05 నేటి శుభోదయ : దేశ భవిష్యత్తును నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని మంగళకర కళాశాలలో నిర్వహించిన సత్యసాయి జిల్లా గురుపూజోత్సవం--2026 ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశం గర్వించదగ్గ మహనీయుడని, ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఉపాధ్యాయ వృత్తి గొప్పతనానికి నిదర్శనమన్నారు. సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని వారు తెలిపారు. ఆధునిక విద్యా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ మార్పులను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 54 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు, అవార్డులు, మెమెంటోలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఆర్జేడీ శ్యాముల్, డీఈఓ కిష్టప్ప తదితరులు ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం







ఒంగోలు, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ : తల్లిదండ్రులు జన్మనిస్తే, మనిషిని సమాజంలో ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దే శక్తి గురువులకే సొంతమని వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ అధ్యక్షులు శిఖకొల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. వాసవి క్లబ్స్ వ్యవస్థాపకులు స్వర్గీయ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాల్లో భాగంగా, అంతర్జాతీయ అధ్యక్షులు శిద్దా వెంకట సూర్యప్రకాష్ రావు పిలుపుమేరకు సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం: సొంతపేటలోని డి ఆర్ ఆర్ యం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పథకమూరి వెంకట్రావును క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అవగాహన సదస్సు: పండ్లమెట్లలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు చదువు, విజ్ఞానం మరియు భవిష్యత్ అవసరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సెనగపల్లి నాగాంజనేయులు, కోశాధికారి వలేటి ఠాగూర్, పూర్వ అధ్యక్షులు చీదెళ్ల వెంకటప్రసాద్, భూమా శ్రీనివాసులు, మద్దాలి శివప్రసాద్, ఊటుకూరు మహేష్‌లతో పాటు పాఠశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుక"



తాడేపల్లిగూడెం సెప్టెంబరు 5 (నేటి-శుభోదయ) ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పెంటపాడు ఎస్ టీ వీ ఎన్ హైస్కూలులో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మైలవరపు రవి కిరణ్, కొడమంచిలి ఆశీర్వాదరావు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటైన తర్వాత తొలి కార్యక్రమంగా గురుపూజోత్సవం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పాత్రికేయునిగా పనిచేసి ఉపాధ్యాయునిగా సేవలందిస్తున్న కుదుళ్ల నారాయణరావు సత్కరించడం గర్వంగా ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ తల్లితండ్రులు మొదటి గురువు అని, తర్వాత స్థానం ఉపాధ్యాయులదే అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వద్ద కంటే పాఠశాల విద్యాభ్యాసంలోనే ఎక్కువ సమయం విద్యార్థులు గడుపుతారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎస్టీవీఎన్ హైస్కూల్లో చదివిన ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుత పాఠశాల పరిస్థితి బాధాకరంగా ఉందన్నారు. పాఠశాల పూర్వ వైభవానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇందుకు ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి కాసాని వెంకటరత్నం, ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ మొహిద్దీన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విజన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




యాడికి సెప్టెంబర్ 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని విజన్ విద్యా సంస్థల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ... రాధాకృష్ణన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. దేశ రాష్ట్రపతి స్థానం కంటే ఉపాధ్యాయ వృత్తిలోనే తనకు అత్యంత సంతృప్తి లభించిందని రాధాకృష్ణన్ భావించేవారని గుర్తుచేశారు. సమాజంలో అన్ని రంగాల పురోగతికి ఉపాధ్యాయ వృత్తే మూలస్తంభమని పేర్కొన్నారు. పిల్లలకు మొదటి గురువు అమ్మ అని, తల్లి ఒడిలోనే ప్రాథమిక విద్యాభ్యాసం, సంస్కారం ప్రారంభమవుతాయని చెప్పారు. ఆ తర్వాత నాన్న జీవిత గమ్యాలను నిర్దేశిస్తారని, తదుపరి స్థానంలో ఉండే ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ అనునిత్యం నేర్చుకుంటూ, నేర్పిస్తూ ఉంటారని విద్యార్థులకు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో విజన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 8, 9వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి జిల్లా పర్యటన

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 05 నేటి శుభోదయ : ఈనెల 8, 9వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ తో పాటు 5 మంది సభ్యులు జిల్లాకు వస్తున్నారన్నారు. ఈనెల 8వ తేదీన రాత్రి షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్, సభ్యులు అనంతపురములోని ఆర్&బి గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రికి బస చేస్తారు. ఈనెల 9వ తేదీన ఉదయం 08.30 నుండి ఉదయం 09.30 గంటల వరకు గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు గిరిజనులతో అర్జీలను స్వీకరిస్తారు. ఉదయం 09.30 గంటలకు ఆర్&బి గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి 09:45 గంటలకు అనంతపురం నగరంలోని ఏకలవ్య విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడ 10 గంటల వరకు ఏకలవ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించడం చేస్తారు. ఉదయం 10 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 10:45 గంటలకు పామిడి మండలం పాలెం తండా రోడ్డుకు చేరుకుంటారు. ఉదయం 10:45 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు పామిడి మండలం, పాలెం తాండా గిరిజన ప్రజలతో సంభాషణ మరియు సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 02:00 గంటలకు పామిడి మండలం, పాలెం తాండా నుంచి బయలుదేరి అనంతపురం కలెక్టరేట్ కు చేరుకుంటారు. అనంతపురం కలెక్టరేట్ లో మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు జిల్లా కలెక్టర్, ఎస్.పిలతో పాటు జిల్లా స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 05:00 గంటలకు కలెక్టరేట్ నుంచి బయలుదేరి అనంతపురము ఆర్&బి గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు.

# రాజకీయ నిరుద్యోగులు' అంటే ప్రతిపక్ష పార్టీలే

## - ఎంపీ లావు వ్యాఖ్యలను వక్రీకరించడం తగదు

## - ఎమ్మార్పీఎస్ ఉద్యమం పట్ల మాకు గౌరవం ఉంది: సాతులూరి కుమార్



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 05 ; నేటి శుభోదయ : 'రాజకీయ నిరుద్యోగులు' అంటూ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్ష రాజకీయ పార్టీలను ఉద్దేశించినవేనని, ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులను ఉద్దేశించి చేసినవి కావని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ స్పష్టం చేశారు. ఎంపీ వ్యాఖ్యలను వక్రీకరించి ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడటం తగదని, వ్యాఖ్యలను పూర్తి సందర్భంలో అర్థం చేసుకోవాలని కోరారు. మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలకలూరిపేట రూరల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన దళితులు ఆటోలో ప్రయాణిస్తుండగా బస్సు ఢీకొన్న ఘటనలో ఎనిమిది మంది మృతి చెందిన విషయాన్ని సాతులూరి కుమార్ ప్రస్తావించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఘటనాస్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారని తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కూడా బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా నిలిచారని చెప్పారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం తక్షణమే స్పందించిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించిందన్నారు. చెక్కుల పంపిణీ సందర్భంగా ఎంపీ చేసిన వ్యాఖ్యలను సందర్భం నుంచి విడదీసి చూడటం వల్ల అపార్థాలు ఏర్పడుతున్నాయని, పూర్తి సందర్భాన్ని పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ పోరాటానికి గౌరవంఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 32 ఏళ్లుగా సాగిస్

# ఉత్తమ ఐ ఈ ఆర్ సి ఉపాధ్యాయుడుగా శ్యామ్







GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF SCHOOL EDUCATION
POLAVARAM DISTRICT
Teachers Day Celebrations
05th September, 2026
CERTIFICATE OF DISTRICT LEVEL BEST TEACHER
In recognition of the meritorious service rendered with exemplary dedication duty in the field of education, Shri / Smt RAMAVARAPU.SYAM SUNDAR BABU, IERT of MPPS- YERRAMPETA in Polavaram District is awarded certificate of District Level Best Teacher on the occasion of Teachers Day celebrations - 2026.
G. SRIRAMA MURTHY
District Educational Officer
Polavaram District
K. DINESH KUMAR, I.A.S.
Collector & District Magistrate
Polavaram District

చింతూరు, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ : చింతూరులోని -ఐఈఆర్సీ-భవిత సెంటర్ లో పనిచేస్తున్న శ్యాంసుందర్ బాబు ను ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎంపిక చేశారు. రంపచోడవరం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రంతో శ్యామ్ సుందర్ బాబు ను శనివారం సత్కరించారు. ప్రత్యేకశ్రద్ధతో బాగా అభివృద్ధి చేసి ఆకర్షణీయమైన బొమ్మల పేయింటింగ్స్ఏర్పాటు, పేరెంట్స్ కి డిసైరబుల్ కౌన్సెలింగ్ ఇవ్వడం, ప్రత్యేక అవసరాలుగల చిన్నారుల ఎన్రోల్మెంట్ పెంచడం,తదితర ప్రత్యేక శ్రద్ధతో పేరెంట్స్ లో పిల్లలపై శ్రద్ధ పెంచడం,. ప్రత్యేకావసరాల చిన్నారులకు ,తన సహోద్యోగి కుంజా.జయలక్ష్మి,కేర్ గివింగ్ వాలంటీర్ గంజి శారద సహకారంతోఒకటవ తరగతి నుండి భవితలో చదువుతు ప్రత్యేక శిక్షణ పొందుతున్న ప్రత్యేకావసరాల చిన్నారులు 2024-2025 విద్యాసంవత్సరం లో 10మంది,2025-2026 లో 08 మంది ప్రత్యేకావసరాల చిన్నారులను 10వ తరగతి ఉత్తీర్ణులను గావించడమే గాక వారిని ఇంటర్మీడియట్ కోర్సులో జాయిన్ చేయించడం జరిగింది. మండలంలో చిన్నారులకు సహాయపరికారాలు అందించడం,దాతలతో భవిత పిల్లలకు కావలసిన అవసరాలను తీర్చడం,దివ్యాంగ చిన్నారులకు సదరం సర్టిఫికెట్స్ అందించడంలో తోడ్పడటం,చదువు పూర్తయినవారికి ఉద్యోగావకాశాల గురించిచెప్పడం, వివిధకోర్సులలో జాయించేయించడం తదితర సేవలు అందించడం, సాధారణ ఉపాధ్యాయులకు ఈ పిల్లలపై ప్రత్యేక శిక్షణనివ్వడం, ప్రభుత్వ పథకాలు పిల్లలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం, పిల్లలకుమైనర్ కరక్టివ్ సర్జరీస్ చేయించడం వంటి సేవలను అధికారులు గుర్తించి ఇతడిని జిల్లా ఉత్తమ ఐఈ రిసోర్స్ టీచర్ గా జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, డి ఈ ఓ జి.శ్రీరామమూర్తి రంపచోడవరంలో అప్రిసియేషన్ సర్టిఫికెట్, మెమెంటో,శాలువా తో సన్మానించడం జరిగింది. వృత్తి ధర్మంలో అంకితభావానికి చింతూరు శ్యామ్ నిదర్శనమని యంఈఓ గుండం.వెంకటేశ్వర్లు తెలియజేసారు.

# గురువులే మా విజయాలకు మార్గదర్శకులు

## విఎంసి స్విమ్మింగ్ పూల్‌లో కోచ్‌లను ఘనంగా సన్మానించిన స్విమర్లు




విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో కోచ్‌లను ఘనంగా సన్మానించారు. స్విమ్మింగ్‌లో శిక్షణ అందిస్తున్న సీనియర్ కోచ్‌లు, జిమ్ కోచ్‌లను సీనియర్ స్విమ్మర్లు శ్రీధర్ ప్రసాద్, రమణ, వర్మతో పాటు పలువురు స్విమ్మర్లు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ స్విమ్మింగ్ కోచ్ మాలాద్రిరావు, కోచ్‌లు లక్ష్మణ్‌రావు, సైదులు, జిమ్ కోచ్, ఇన్‌చార్జి అనిల్‌ను స్విమ్మర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్విమ్మర్లు తమ గురువుల పట్ల ఉన్న గౌరవం, కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ స్విమ్మర్లు మాట్లాడుతూ, కోచ్‌లు తమకు ఈతలో మెళకువలు నేర్పించడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగేలా తీర్చిదిద్దారని తెలిపారు. స్విమ్మింగ్‌లో ప్రతి స్ట్రోక్‌ను మెరుగుపరుచుకోవడం, పోటీల్లో ఒత్తిడిని అధిగమించడం, లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించడం వంటి అంశాలను కోచ్‌లు ఓర్పుతో నేర్పిస్తున్నారని పేర్కొన్నారు. తమ లోపాలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిదిద్దుతూ, మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తాము సాధిస్తున్న ప్రతి విజయం వెనుక గురువుల కృషి, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మకు 5 లక్షల విలువైన బంగారు హారం అందజేత



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారికి శనివారం పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోలు మండలం భాగ్యేశ్వరం గ్రామానికి చెందిన దొంగ వెంకట త్రిమూర్తి సత్యనారాయణ అనే భక్తుడు అమ్మవారికి మొక్కుబడిగా దాదాపు 5 లక్షల విలువైన, 32 గ్రాముల బరువుగల బంగారు లక్ష్మీ తాడు లో తెలుపు, ఎరుపు, పచ్చ రాళ్లు పొదగబడి ఉన్నాయి. ఈ కానుకను ఆలయ డిప్యూటీ ఈఓ కిశోర్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం చేయించి, అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రం, తీర్థప్రసాదాలను డిప్యూటీ ఈఓ శ్రీ కిషోర్ కుమార్ దాతకు అందజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా రవికి సన్మానం



పులిచెర్ల, సెప్టెంబర్ 5,(నేటి శుభోదయ) : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి కలెక్టర్ సుమిత్‌కుమార్ సన్మానించారు. అనంతరం ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణన్, మదర్ తెరిసా సేవలు ఆదర్శనీయం




మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 05; నేటి శుభోదయ స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక స్వామి వివేకానంద సేవాశ్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, విశ్వమాత మదర్ తెరిసా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో రాధాకృష్ణన్, మదర్ తెరిసా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, భారత రాష్ట్రపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని భావితరాలకు స్ఫూర్తినివ్వాలని సూచించారు. మదర్ తెరిసా చేసిన సేవలు వెలకట్టలేనివని గోవిందరెడ్డి అన్నారు. అనాథ పిల్లలు, పేదలు, కుష్ఠు వ్యాధిగ్రస్తుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విదేశంలో జన్మించి భారతదేశానికి వచ్చి నిరుపేదలు, నిరాశ్రయుల కోసం జీవితాన్ని అంకితం చేయడం ఆమె సేవా తత్వానికి నిదర్శనమన్నారు. మదర్ తెరిసాను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ పేద ప్రజలకు, సమాజానికి, దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి రాయప్ప, వెంకటనారాయణ, రామరాజు శ్రీనివాసరావు, టి. ఇందిరాదేవి, ఆర్. స్వరాజ్యం, సుందరమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 60, 63వ డివిజన్ల లబ్ధిదారులకు రూ.9.50 లక్షల సియంఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): అజిత్ సింగ్ నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు 60, 63వ డివిజన్లకు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.9 లక్షల 50 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సియంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తానని ఉమా హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, 63వ డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, కోలా శ్రీను, మోత్కూరి కాసిం, 60వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ కంచి ధన శేఖర్, కంచెటి నాగరాజు, బుగత శ్రీరాములు, ఎస్ కె గౌస్ బాషా, బెవర నారాయణ, రామరాజు, గోపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరీసా సేవలు స్ఫూర్తిదాయకం

మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 05; నేటి శుభోదయ : మదర్ తెరీసా సేవా సమితి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని ఆర్‌సీఎం ఎలిమెంటరీ పాఠశాల (చిన్న కాన్వెంట్) సమీపంలో ఉన్న మదర్ తెరీసా విగ్రహం వద్ద శనివారం మదర్ తెరీసా 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమరా అనంతరాములు హాజరై మదర్ తెరీసా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, అనాథలు, నిరాశ్రయుల కోసం మదర్ తెరీసా చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. చిన్న కాన్వెంట్ హెడ్‌మిస్ట్రెస్ సిస్టర్ అనిత మాట్లాడుతూ మదర్ తెరీసా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు. పట్టణ ప్రముఖ న్యాయవాది చిలమకూరి నాగిరెడ్డి మాట్లాడుతూ అల్బేనియా మూలాలున్న మదర్ తెరీసా భారతదేశానికి వచ్చి అనేక సేవా సంస్థలను స్థాపించి, ఎంతోమంది అనాథలకు అండగా నిలిచిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు. కార్యక్రమాన్ని మదర్ తెరీసా సేవా సమితి ప్రధాన కార్యదర్శి మోరా భాస్కరరెడ్డి నిర్వహించారు. గాదె కిరీటిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు,




అందుగుల చంద్రయ్య, న్యాయవాది అందుగుల బాలజోజి, చిన్న కాన్వెంట్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని మదర్ తెరీసాకు ఘనంగా నివాళులర్పించారు.

# శ్రీ సీతారాముల, భావనాఋషి స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి

విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): మల్లికార్జునపేటలోని రామాలయం వద్ద గల శ్రీ భద్రావతి సమేత భావనఋషి కళ్యాణ మండపం సమీపంలో జై పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ, భద్రావతి సమేత భావనాఋషి స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో మాజీ మంత్రి పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన యంత్ర ఆరాధన, రత్నన్యాసం, ధాతున్యాసం, ప్రాణ ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, సీతారాముల కల్యాణోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ భావనాఋషి స్వామి వారి, శ్రీ సీతారాముల కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతన, శాంతిని



పెంపొందించేందుకు ఇలాంటి పవిత్ర మహోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించిన జై పద్మశాలి సేవా సమితి సభ్యులను, స్థానిక పద్మశాలి బంధువులను వెలంపల్లి మనస్ఫూర్తిగా అభినందించారు.

# మానవత్వంతో ముందుకు దూసుకు పోతున్న మానవత విజయవాడ శాఖ



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ):- విజయవాడ ఎంజి రోడ్డులోని నిర్మల్ హృదయ్ భవన్ లో శనివారం ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు అత్యవసర వైద్య చికిత్స కొరకు 1,13,000/- విలువ గల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను దాత ఐ. ఎన్ ప్రకాష్ చేతుల మీదుగా నిర్మల్ హృదయ్ భవన్ కు మానవత విజయవాడ శాఖ వారు అందజేశారు. అనంతరం వృద్ధులందరికీ పండ్లు, స్వీట్ లు పంచి పెట్టారు. దాత ఐఎన్ ప్రకాష్ ను మానవత విజయవాడ శాఖ ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు దావులూరి సాంబశివరావు, విజయవాడ శాఖ చైర్మన్ పగిడిపల్లి రాము మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా వృద్ధాశ్రమాలకు మెడికల్ పరికరాలను, వికలాంగులకు, నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని, వైద్య ఖర్చులను అందజేస్తున్నామని, పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లను, ఫీజులను, బుక్స్ ను అందజేస్తున్నామని, నిరు పేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా చనిపోతే తమ సంస్థ ద్వారా ఉచితంగా మహాప్రస్థానం వాహనాన్ని పంపిస్తున్నామని, దానితో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శాఖ అధ్యక్షులు నందిగం రఘునాథం, కార్యవర్గ సభ్యులు శ్రీమతి నాదేళ్ల సుమతి, సుంకర సుభాష్ చంద్ర బోస్, రంగు వెంకట దుర్గాప్రసాద్, =. జుజూష్ట్రతీఋఎ మొదలైన వారు పాల్గొన్నారు.

# సమాచారం లేక.. గ్రామసభ వాయిదా

## పోశంవారిపల్లిలో జరగని గ్రామసభ!

## సభ జరగకుండానే.. జరిగినట్లు సమాచారం!




పులిచెర్ల, సెప్టెంబర్ 5,(నేటి శుభోదయ) : పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ ఓటర్ల జాబితాను గ్రామసభలో ప్రకటించాల్సి ఉండగా.. ముందస్తు సమాచారం లేకపోవడంతో గ్రామసభ వాయిదా పడిన ఘటన పులిచెర్ల మండలం పోశంవారిపల్లిలో శనివారం చోటుచేసుకుంది. పంచాయతీ ఎన్నికల్లో కీలకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితాను సెప్టెంబరు 5న మధ్యాహ్నం 3 గంటలకు గ్రామసభలో ప్రకటించాల్సి ఉంది. ఈ మేరకు సెప్టెంబరు 2న మండల అధికారులు పంచాయతీ అభివృద్ధి అధికారి దినేష్‌కు సర్క్యులర్ అందజేసినట్లు సమాచారం. అయితే గ్రామసభపై గ్రామస్తులకు ముందస్తుగా సమాచారం ఇవ్వలేదనే ఆరోపణలు వచ్చాయి. ఎంపీడీవో రాజశేఖర్‌బాబు అనారోగ్య కారణాలతో హాజరు కాలేకపోవడంతో.. ఆయన మౌఖిక ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో రాజేష్, పంచాయతీ అభివృద్ధి అధికారి దినేష్ కలిసి సాయంత్రం 4 గంటలకు గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే గ్రామస్తులు ఎవరూ లేకపోవడంతో గ్రామసభను వాయిదా వేసినట్లు స్థానిక మీడియా ప్రతినిధులకు తెలిపారు. అయితే గ్రామసభ నిర్వహించినట్లు మండల అధికారులు జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై పంచాయతీ అభివృద్ధి అధికారి దినేష్‌ను వివరణ కోరగా.. గ్రామసభ జరగలేదని, వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. పంచాయతీల పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న డిప్యూటీ ఎంపీడీవో హరికుమార్‌ను వివరణ కోరగా.. ఈ విషయంపై ప్రత్యేక అధికారి, ఎంపీడీవోను సంప్రదించాలని తెలిపారు. గ్రామసభ నిర్వహణపై అధికారుల మధ్య భిన్నమైన సమాచారం వెలువడటంతో విషయం చర్చనీయాంశంగా మారింది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

# భక్తిశ్రద్ధలతో భద్రావతి సమేత భావన ఋషి విగ్రహ ప్రతిష్ఠ..

## పద్మశాలి కళ్యాణ మండపంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): మల్లికార్జున పేట లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రావతి సమేత భావన ఋషి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం, సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బుద్దా వెంకన్న తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎంపీ చిన్ని పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల ఆధ్యాత్మిక సందడి మధ్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పరిమితమైన స్థలంలోనూ ఎంతో చక్కగా, అద్భుతంగా కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ భక్తులకు, సమాజ సభ్యులకు ఉపయోగపడే విధంగా కళ్యాణ మండపాన్ని తీర్చిదిద్దిన పద్మశాలి సంఘం సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళ్యాణ మండపం కేవలం శుభకార్యాలకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా, సామాజిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వేదికగా నిలవడం సంతోషకరమైన విషయమని ఎంపీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ వేదిక ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. భద్రావతి సమేత భావన ఋషి విగ్రహాల ప్రతిష్ఠ జరగడం ఎంతో ఆనందంగా ఉందని కేశినేని చిన్ని తెలిపారు. ఆధ్యాత్మికత, భక్తి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైనవని ఆయన అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడు కోవడంతో పాటు వాటి గొప్పతనాన్ని యువతకు తెలియ జేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేవాలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పండుగలు, సంప్రదాయ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు సమాజంలో సానుకూల వాతావరణాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఎంపీ తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు విజయవాడ ప్రజలపై, పద్మశాలి సమాజంలోని ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు. పద్మశాలి సంఘం సభ్యులు కేవలం తమ సామాజిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని చిన్ని అన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. సంఘం సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం, విద్యార్థులను ప్రోత్సహించడం, యువతకు మార్గనిర్దేశం చేయడం, మహిళలకు ప్రోత్సాహం అందించడం వంటి సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, నిర్వాహకులు, వేద పండితులు, భక్తులు, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంపీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్ల నుంచి విగ్రహ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు, సీతారాముల కళ్యాణ మహోత్సవం వరకు ప్రతి అంశాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో, సమన్వయంతో నిర్వహించిన సంఘ సభ్యుల కృషిని ఆయన అభినందించారు. పద్మశాలి సంఘం సభ్యులందరికీ పేరుపేరునా తన ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నానని ఎంపీ పేర్కొన్నారు. తనను ఈ పవిత్రమైన కార్యక్రమానికి ఆహ్వానించి, కార్యక్రమంలో భాగస్వామిని చేసిన పద్మశాలి సంఘం సభ్యులకు ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశాలి సంఘం సభ్యులతో కలిసి ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు లభించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా సంఘం నిర్వహించే మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. మన పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

సమాజం అభివృద్ధి చెందాలంటే ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పద్మశాలి సంఘం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా భద్రావతి సమేత భావన ఋషి స్వామివారికి, శ్రీ సీతారామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఎంపీ చిన్ని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో తంగేళ్ల రామచంద్రరావు, జాగు సూరిబాబు, కొల్లి మాణిక్యాలరావు, వానపల్లి త్రిమూర్తులు, పెంట పిల్లి బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులను సన్మానించిన మానవతా విజయవాడ శాఖ



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): మానవతా విజయవాడ శాఖ ఆధ్వర్యంలో సివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్ట ప్రతిభ కనబరిచిన ఇద్దరు ఉపాధ్యాయులను మానవత విజయవాడ శాఖ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం చిరువోలు వెంకట సుబ్రహ్మణ్యం, ఐ. రాజు, సూర్య, మానవత ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు దావులూరు సాంబశివరావు, మానవత విజయవాడ శాఖ అధ్యక్షులు నందిగం రఘునాథం, చైర్మన్ పగిడిపల్లి రాము, కార్యవర్గ సభ్యులు శ్రీమతి నాదెళ్ల సుమతి, సుంకర సుభాష్ చంద్రబోస్, రంగు వెంకట దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల పరిరక్షణకు ప్రతి హిందువు భాగస్వామి కావాలి

## విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

గన్నవరం, సెప్టెంబర్ 5 నేటి శుభోదయ : దేవాలయాల పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యతగా భావించాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలోని శ్రీ కార్యసిద్ధి వీరాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం శుభపరిణామమన్నారు. గత ప్రభుత్వ పాలనలో హిందూ దేవాలయాల పట్ల నిర్లక్ష్య ధోరణి కనిపించిందని విమర్శించారు. దేవుడు మనందరికంటే ఉన్నతమైనవాడనే సత్యాన్ని గుర్తించి ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. చరిత్రను పరిశీలిస్తే చక్రవర్తులు, రాజులు దేవాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇచ్చారని, శ్రీకృష్ణదేవరాయలు హంపీ నుంచి వచ్చి శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయానికి వేల ఎకరాల భూములను దానం చేశారని గుర్తు చేశారు. నేటి కాలంలో దాతృత్వం తగ్గిపోతోందని, ప్రతి హిందువు తమకు సాధ్యమైనంత మేర ఆలయాలకు వస్త్రాలు, పంచలు వంటి కానుకలు సమర్పించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. దేవాలయానికి వెళ్లి వందల కోరికలు కోరే భక్తులు, ఆలయ అభివృద్ధికి కూడా చేయూతనివ్వాలని అన్నారు. దేవాలయాలు నిర్మించిన దాతలను స్మరించుకోవడం కూడా భక్తి సంస్కృతిలో భాగమని చెప్పారు. సమాజంలో పాపభీతి, దైవభక్తి ఉన్నప్పుడే తప్పులు తగ్గుతాయని చరిత్ర చెబుతోందన్నారు. దేవాలయాల అభివృద్ధికి విరాళాలు అందించే దాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, వారు చేసిన పుణ్యానికి దేవుడి ఆశీస్సులు తప్పక ఉంటాయని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.



# కంభంపాడు జెడ్పీ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మాచర్ల రూరల్ సెప్టెంబర్ 5; నేటి శుభోదయ :కంభంపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైదమ్మ, ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సైదమ్మ మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యావేత్తగా, తత్వవేత్తగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి అత్యున్నతమైన భారత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ జయంతిని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తున్నామని తెలిపారు. నేటి ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలను అందించాలని సూచించారు.

అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గీతాలాపన చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు ప్రభావతి, పిచ్చమ్మ, సౌజన్య, స్వర్ణలత, లింగమ్మ, రజిని, ప్రసాద్, కర్రయ్య, రాము, జబ్బారు, మురళి, అన్నారావు, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై పట్టణ ప్రణాళిక సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): రానున్న పురపాలక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మ్యాపింగ్‌పై పట్టణ ప్రణాళిక సిబ్బందికి శనివారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నూతన భవన సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులు ఈ శిక్షణను నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతి వార్డులో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,000 మందికి మించకుండా ఓటర్లను కేటాయించేలా కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వాటి స్థానాలను మ్యాప్‌లో నమోదు చేయడం, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలను సిద్ధం చేయడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను సమర్థవంతంగా, క్రమబద్ధంగా పూర్తి చేయాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో జూనా శ్రీనివాస్‌తో పాటు పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుకొండ ఎస్.ఐ. శివాజీని మర్యాద పూర్వకంగా కలిసిన నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీమతి ముక్కా దేవి రాంబాబు..!




కోరుకొండ, సెప్టెంబర్ 5, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) : తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నూతన ఎస్.ఐ. గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్. శివాజీని రాజానగరం నియోజక వర్గం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీమతి ముక్కా దేవి, కోరుకొండ మండలం వైస్ ప్రెసిడెంట్ ముక్కా రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ దేవి మాట్లాడుతూ.. స్టేషన్ కి వెళ్ళిన తమను ఎంతో ఆప్యాయంగా రిసీవ్ చేసుకున్నారన్నారు. కోరుకొండ మండలంలోని శాంతి భద్రతలు విషయంలునూ, ప్రజలు అందరికీ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తానని అందరికీ అన్ని వేళల అందుబాటులో ఉంటానని ఎస్.ఐ. శివాజీ ఈ నేపథ్యంలో తెలియజేయడం జరిగిందన్నారు.

# బయో ఇన్ఫర్మేటిక్స్ పై శిక్షణ



విజయవాడ, సెప్టెంబర్ 5 నేటి శుభోదయ : శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల మైక్రోబయాలజీ విభాగం "బయోఇన్ఫర్మేటిక్స్" అనే అంశంపై శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు కె. ఎల్.యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస బండారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు . బయోఇన్ఫర్మేటిక్స్ రంగంలోని అంశాలపై సెక్యూన్స్ అలీన్మెంట్ – క్లస్టల్ లోతైన అవగాహనను కలిగించడం, జీవశాస్త్ర పరిశోధనల్లో కంప్యూటర్ ఆధారిత టెక్నిక్‌ల పాత్రను భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి దుర్గావతి శిక్షణ శిబిరంలకు ఎంతగానో సంతోషించి ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని విద్యార్థులకు ఉపయోగకరంగా నిర్వహిస్తామని తెలిపారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి ఎన్ . సరిత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమములో మైక్రోబయాలజీ అధ్యాపకులు సిహేచ్ . మేఘాల , ఎంబీ.శ్రీదేవి, వి.సుస్మిత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఏఎంఎఫ్ సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలి

## – వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): పురపాలక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నగరంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏఎంఎఫ్ సౌకర్యాలను తప్పనిసరిగా కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ రూమ్‌లో ఇంజినీరింగ్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు, దివ్యాంగ ఓటర్ల కోసం ర్యాంపులు తదితర కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సర్కిల్ పరిధిలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ, పర్యవేక్షణ ఇంజినీర్లు నగరంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికలకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్‌లు, రిటర్నింగ్ ఆఫీస్ రూములలో అవసరమైన వసతుల కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, పర్యవేక్షణ ఇంజినీర్లు చంద్రశేఖర్, దృశ్యంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శ్రీనివాస్, గోపాలకృష్ణమూర్తి, రామారావు పాల్గొన్నారు.

# దేవాలయాల పరిరక్షణకు ప్రతి హిందువు భాగస్వామి కావాలి

## –విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

గన్నవరం, సెప్టెంబర్ 5 నేటి శుభోదయ : దేవాలయాల పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యతగా భావించాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలోని శ్రీ కార్యసిద్ధి వీరాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం శుభపరిణామమన్నారు. గత ప్రభుత్వ పాలనలో హిందూ దేవాలయాల పట్ల నిర్లక్ష్య ధోరణి కనిపించిందని విమర్శించారు. దేవుడు మనందరికంటే ఉన్నతమైనవాడనే సత్యాన్ని గుర్తించి ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. చరిత్రను పరిశీలిస్తే చక్రవర్తులు, రాజులు దేవాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇచ్చారని, శ్రీకృష్ణదేవరాయలు హంపీ నుంచి వచ్చి శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయానికి వేల ఎకరాల భూములను దానం చేశారని గుర్తు చేశారు. నేటి కాలంలో దాతృత్వం తగ్గిపోతోందని, ప్రతి హిందువు తమకు సాధ్యమైనంత మేర ఆలయాలకు వస్త్రాలు, పంచలు వంటి కానుకలు సమర్పించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. దేవాలయానికి వెళ్లి వందల కోరికలు కోరే భక్తులు, ఆలయ అభివృద్ధికి కూడా చేయూతనివ్వాలని అన్నారు. దేవాలయాలు నిర్మించిన దాతలను స్మరించుకోవడం కూడా భక్తి సంస్కృతిలో భాగమని చెప్పారు. సమాజంలో పాపభీతి, దైవభక్తి ఉన్నప్పుడే తప్పులు తగ్గుతాయని చరిత్ర చెబుతోందన్నారు. దేవాలయాల అభివృద్ధికి విరాళాలు అందించే దాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, వారు చేసిన పుణ్యానికి దేవుడి ఆశీస్సులు తప్పక ఉంటాయని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.

# విజయవాడ ఉత్సవ్‌ను అత్యంత వైభవంగా నిర్వహించాలి: సీఎం చంద్రబాబు నాయుడు

## – సీఎంను కలిసి విజయవాడ ఉత్సవ్ బుక్ లెట్ ను చూపించిన ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ, సెప్టెంబర్ 5 (నేటి శుభోదయ): ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం లో శనివారం దసరా సందర్భంగా విజయవాడలో నిర్వహించబోయే "విజయవాడ ఉత్సవ్" కార్యక్రమానికి సంబంధించిన బుక్‌లెట్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి చూపించారు. ఈ సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహణ, కార్యక్రమాల రూపకల్పన, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలను ఎంపీ చిన్ని సీఎం కు వివరించారు. విజయవాడ నగరానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబించేలా ఉత్సవాలను నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్, విజయవాడ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా, ప్రజా భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు. రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని, విజయవాడ ప్రత్యేకతను చాటిచెప్పే విధంగా ఉత్సవాలను నిర్వహించాలని సి.యం సూచించారు. విజయవాడ నగరానికి ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను దృష్టిలో ఉంచుకుని, దసరా పండుగ సందర్భంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌ను ప్రజలందరూ భాగస్వాములయ్యేలా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఎంపీ చిన్ని తెలిపారు. విజయవాడ ఉత్సవ్ ద్వారా నగర సంస్కృతీ సంప్రదాయాలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం వంటి వివిధ రంగాలకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు, ప్రజలకు ఆహ్లాదకరమైన సాంస్కృతిక అనుభూతిని అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో, విజయవాడ ప్రతిష్టను మరింత పెంచేలా విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఎంపీ చిన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, ప్రకాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఉపాధ్యాయులే విద్యార్థుల వ్యక్తిత్వానికి మార్గదర్శకులు

## -ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
## -మార్కులకే పరిమితం కాకుండా విలువల విద్య అందించాలి
## -ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్




మచిలీపట్నం: సెప్టెంబర్ 5 నేటి శుభోదయ : ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో విలువలు, మానవీయత, ఆత్మవిశ్వాసం, దేశభక్తి వంటి సుగుణాలను పెంపొందించి, వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విద్యాభివృద్ధికి ఉత్తమ సేవలు అందించిన 39 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల నిర్మాణాత్మక దశలో ఉపాధ్యాయుల ప్రవర్తన, మాటతీరు, వ్యవహారశైలి, క్రమశిక్షణ, బోధనా విధానం వంటి ప్రతి అంశాన్ని విద్యార్థులు నిశితంగా గమనిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసే ప్రతి పని విద్యార్థులకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని, అందువల్ల ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులూ మన బాధ్యతే అని స్పష్టం చేశారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థిని ఎలా ప్రోత్సహిస్తారో, తక్కువ మార్కులు సాధించిన లేదా చదువులో వెనుకబడిన విద్యార్థిపైనా అదే స్థాయిలో వ్యక్తిగత శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక అవసరాలు ఉంటాయని, వాటిని గుర్తించి తగిన విధంగా బోధించడం ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా విస్తృతమైన సమాచారాన్ని పొందగలుగుతున్నప్పటికీ, విద్యార్థి ఎందుకు ప్రశ్న అడుగుతున్నాడు, అతనికి ఏం అవసరం, అతని బలాలు--బలహీనతలు ఏమిటి అనే విషయాలను గుర్తించి ఆత్మవిశ్వాసాన్ని నింపగలిగేది ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు. విద్యార్థులకు కేవలం సమాచారాన్ని అందించడం కాకుండా స్ఫూర్తిని, విలువలను, మానవీయ దృక్పథాన్ని నేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మౌలిక, డిజిటల్ సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకుని బోధనా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. కృత్రిమ మేధస్సు సహా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని కోరారు. తెలుగు భాష పరిరక్షణకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు తెలుగు భాషను సరిగ్గా మాట్లాడటం, చదవడం, రాయడం నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే నిర్దేశించిన 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యాన్ని సాధించేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలంటే ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు చదువులో వెనుకబడిన చివరి విద్యార్థిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి, అతనిని ఉత్తీర్ణుడిగా తీర్చిదిద్దాలని సూచించారు. వచ్చే ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు మరింత ప్రోత్సాహం, గుర్తింపు కల్పించాలని కోరారు.

### సైకిల్‌పై జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్.. కాలుష్య రహిత దినానికి ప్రోత్సాహం

స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ప్రతి శనివారాన్ని కాలుష్య రహిత దినంగా పాటిస్తున్న నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ సైకిల్‌పై ప్రయాణించి జెడ్పీలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సైక్లింగ్‌ను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈవో యువి సుబ్బారావు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, డిప్యూటీ డీఈవోలు శేఖర్ సింగ్, కే రవి కుమార్, ఏడి ఎం విద్యాలత, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కే విజయ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.